MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 23 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# మహిళా పోలీస్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మహిళా పోలీస్ సిఫారసుల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- శాంతిభద్రత సంరక్షణలో రాష్ట్రం నెంబర్ వన్
- పోలీస్ సిబ్బంది జీవితాలు పణంగా పెట్టి సేవలందిస్తున్నారు.
- శాంతిభద్రతలతోనే పెట్టుబడులు సాధ్యం
- విద్యా విధానంలో కొత్త ఒరవడి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భరోసా



2లో

## నేరాల నియంత్రణకే జోనల్ సైబర్‌సెల్స్

### సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్

సైబర్‌నేరాలను నియంత్రించడంలో జోనల్ సైబర్ సెల్స్ చాలా బాగా పనిచేస్తున్నాయని, సైబర్‌నేరాలను అరికట్టడానికి , కేసుల పరిష్కారానికి బ్యాంకులు, టెలికాం సంస్థలు, న్యాయ సంస్థలతో కలిసి పనిచేయాలని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. శుక్రవారం కమిషనర్ కార్యాలయంలో

## కొడుకు చికిత్స పొందుతున్న చోటే.. అనాథ శవంగా తల్లి

- రాజధానిలో హృదయవిదారకర ఘటన
- కుమారుడి చికిత్సకు సిటీకి వచ్చిన వృద్ధురాలు
- సొంతూరు వెళ్లే క్రమంలో అదృశ్యం
- వెంటనే ఫిర్యాదు తీసుకోకుండా పోలీసుల తాత్సారం
- సీసీ కెమెరాల పరిశీలనకూ ఆలస్యం
- వాహనం ఢీకొని వృద్ధురాలి మృతి
- ఆమె చనిపోయిన విషయం తెలియక నగరమంతా గాలించిన కుటుంబం
- ఉస్మానియా మార్చురీలో మూడు రోజులుగా మృతదేహం
- పోలీసుల సమన్వయ లోపంతో ఆలస్యంగా గుర్తింపు
- కన్నీరుమున్నీరైన కుటుంబసభ్యులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** చికిత్స కోసం ఉస్మానియా దవాఖానలో చేరిన కొడుకు వద్ద ఉండలేక.. సొంత ఊరికి పోదామని వెళ్లిన వృద్ధురాలు అదృశ్యమైంది. తల్లి కన్పించడం లేదంటూ మరో కొడుకు అఫ్జల్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు వెంటనే తీసుకోకుండా తాత్సారం చేసిన పోలీసులు.. సీసీ కెమెరాలను పరిశీలించేందుకు ఎనిమిది గంటలు ఆలస్యం చేశారు. దీంతో హైదరాబాద్ తెలియని ఆమె ఎక్కడెక్కడో తిరిగింది.. పోలీసులు, ఆమె కుటుంబ సభ్యులతో కలిసి రాత్రులు సీసీ కెమెరాల ఆధారంగా నగరంలో ఆరు రోజుల పాటు వెతికారు..ఆమె నడుచుకుంటూ వెళ్తున్న దృశ్యాలు కన్పించాయే తప్ప ఆమె

## వ్యభిచారం గృహంపై పోలీసుల దాడి

### ఇద్దరి నిర్వాహకుల అరెస్టు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వ్యభిచారం గృహంపై దాడి చేసి ఇద్దరు నిర్వాహకులతో పాటు ఒక విటుడిని సనత్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. మరో యువతిని రిహబిలిటేషన్ సెంటర్‌కు పంపించారు. పోలీసులు తెలిపిన మేరకు.. కడప జిల్లా అరవీడు కూర్మయ్యగారిపల్లికి చెందిన పల్లపు నరేష్ (34) నగరానికి వలస వచ్చి మూసాపేట భవానీనగర్‌లో ఉంటున్నాడు. చిత్తూరు జిల్లాకు చెందిన కొండా నాగరాజు (51)తో కలిసి అద్దెకు తీసుకున్న ఇంటిని వ్యభిచార గృహంగా మార్చి రెండు నెలలుగా యువతులతో వ్యభిచారం చేయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు సనత్‌నగర్ పోలీసులు బుధవారం రాత్రి దాడులు నిర్వహించగా నరేష్ నాగరాజులతో పాటు మూసాపేట రాఘవేంద్రకాలనీకి చెందిన గుణశేఖర్ (26) అనే విటుడిని అరెస్టు చేశారు.

క్రైమ్ మిర్రర్

శనివారం 23 -8-2025



# మహిళా పోలీస్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**గండిపేట్(క్రైం మిర్రర్):** మహిళా పోలీస్ సంక్షేమానికి రాష్ట్ర ప్వ్రభుత్వం కట్టుబడి ఉందని, మూడు రోజుల సదస్సు ద్వారా మహిళా సిబ్బంది సంక్షేమానికి చేసే సిఫారస్సులను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని డిప్యూటీ సీఎం మట్టు భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడామీలో గత మూడు రోజులుగా నిర్వహించిన మహిళా పోలీసుల సదస్సు ముగింపు వీడ్కోలు సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియామక సమయంలో లేని లింగ వివక్ష విధుల్లో చూపడం సరైనది కాదని, మహిళ పోలీసులో మహిళా అనే పదాన్ని తొలగించాలన్న సిఫారస్సు మంచి ఆలోచనని, రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఈ సిఫారసుతో తాను ఏకీభవిస్తున్నాన్నారు. నియామక సమయంలో లింగ వివక్ష లేకుండా ఎంపిక చేస్తున్న నేపథ్యంలో విధుల్లో కూడా సమానంగా చూడాలన్న ప్రతిపాదన సరైందేనని అభిప్రాయపడ్డారు. మహిళా సిబ్బంది వ్యక్తిగత అవసరాలు, యూనిఫాం అవసరాలు అన్ని అమలు చేయదగినవే అవేమి గొంతెమ్మ కోరికలు కాదని అన్నారు. మహిళా పోలీస్ సిబ్బంది సమస్యలపై త్వరితగతిన కమిటీ వేసి సైంటిఫిక్‌గా రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తే అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజల అవసరాలను తీర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం, ప్రభుత్వ లక్ష్యాలను నేరవేర్చే సిబ్బంది అవసరాల గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ప్రభుత్వాలకు ఉంటుందన్నారు. రాష్ట్ర సిబ్బంది అవసరాలు తీర్చి ప్రజల జీవనస్థితిగతులను ఏరకంగా మార్చగలం అన్న భావనతో మానవీయ కోణంలో పరిపాలించే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, యావత్ క్యాబినేట్ తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలి అంటే, పెట్టుబడులు రావాలి అంటే శాంతిభదద్రతలు బాగుండాలన్నారు. అప్పుడే పెట్టుబడులు వస్తాయని తెలిపారు. అంకిత భావంతో పని చేసే పోలీసు సిబ్బంది ఉన్నప్పుడే అది సాకారం అవుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు, ఉత్సవాలు జరిగాయన్నారు. పోలీసులు జీవితాలను పనంగా పెట్టి చిన్న దుర్ఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉందన్నారు. పోలీసు సిబ్బంది శ్రమ రాష్ట్ర అభివృద్ధికి మూలం అన్నారు. పోలీసు సిబ్బంది వ్యక్తిగత సమస్యలతో పాటు శాఖపరమైన అవసరాలు కార్యాలయాల భవనాలు, పోలీస్‌స్టేషన్‌లు, సిబ్బంది క్వార్టర్స్ వంటి సమస్యలకు సంబంధించి ప్రతిపాదనలు తీసుకురావాలని పోలీసు అధికారులకు సూచించారు. రాష్ట్రంలో విద్యావిధానంలో కొత్త ఒరవడిని ప్రజా ప్రభుత్వం సృష్టిస్తుందని తెలిపారు. 25 ఎకరాల విస్తీర్ణంలో, 200 కోట్ల రూపాయల పెట్టుబడితో ఒక్కో స్కూల్‌ను ఇంటర్నేషనల్ స్టాండర్ట్స్‌తో నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఒకేసారి 104 పాఠశాలు నిర్మిస్తున్నామన్నారు. పోలీసు సిబ్బంది పిల్లలు చదువుకునేందుకు ఒక యంగ్ ఇండియా ఇప్పటికే ప్రారంభించామన్నారు. అది బాగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామన్నారు. సామాజిక ఒత్తిడి, ఉన్నతాధికారుల ఒత్తిడి, రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో పోలీస్ సిబ్బంది వారి పిల్లల చదువులపై దృష్టి పెట్టే పరిస్తితి ఉండదు, ఈ విషయంలో తల్లిదండ్రులుగా వారు ఆందోళనలో ఉంటారని గమనించి మంచి విద్యను అందించాలని, పోలీసు పిల్లల భవిష్యత్తు బాధ్యతను తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్రం మనది దీన్ని రక్షించుకునే వాతావరణం ఏర్పాటు చేసేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని వర్క్ షాప్‌లు నిర్వహించాలని డిప్యూటీ సీఎం పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రావిగుప్త, చీఫ కన్సర్వేటర్ సువర్ణ, డిజిపిలు జితేందర్, అకాడామీ డైరెక్టర్ అభిలాష బిస్త్, షికాగోయల్, సౌమ్యా మిశ్రా, అడిషనల్ డీజీలు స్వాతి లక్రా, బాలనాగదేవి తదితరులు పాల్గొన్నారు.





## నేరాల నియంత్రణకే జోనల్ సైబర్‌సెల్స్

(మొదటి పేజీ తరువాయి)

నగర పరిధిలోని ఏడు జోనల్ సైబర్ సెల్స్ రెండు నెలలుగా పనిచేస్తున్న విధానం, సాధించిన పురోగతిపై సమీక్షించారు. ఎన్‌సీఆర్‌పీ ఫిర్యాదులను పరిష్కరించడం, మోసపోయిన డబ్బును తిరిగి ఇప్పించడం, కేసుల దర్యాప్తు, ప్రజలకు అవగాహన కల్పించడం, రాష్ట్రాల మధ్య సమన్వయం, సీసీటీఎన్‌ఎస్‌లో సమాచారాన్ని నమోదు చేయడంపై కమిషనర్ ఆయా జోనల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత రెండు నెలల్లో 8209 ఫిర్యాదులను పరిష్కరించామని, 768 కేసుల్లో రూ.1.41 కోట్ల డబ్బును తిరిగి ఇచ్చేశామని అధికారులు తెలిపారు. సురక్షితమైన డిజిటల్ వ్యవస్థ కోసం ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని, నిరంతర శిక్షణ, అవగాహన కార్యక్రమాల ఆవశ్యకతను కమిషనర్ అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో క్రైమ్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్, సైబర్ క్రైమ్స్ డీసీపీ దారాకవిత పాల్గొన్నారు.

## కొడుకు చికిత్స పొందుతున్న చోటే.. అనాథ శవంగా తల్లి

మాత్రం దొరకలేదు. అయితే ఉస్మానియా నుంచి వెళ్లిన ఆమె నగరంలో వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ రెండు రోజుల తరువాత ఎల్బీనగర్‌లో ఓ గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందింది. ఆ మృతదేహాన్ని గుర్తుతెలియని శవంగా ఉస్మానియా మార్చురీలోనే భద్రపరచగా, అదే దవాఖానలో కొడుకు చికిత్స పొందుతూ ఉన్నా%ా% మూడు రోజుల పాటు తల్లి చనిపోయిందనే విషయం ఆమె కుటుంబ సభ్యులకు తెలియలేదు. ఆమె కోసం ఇంకా వెతుకుతూనే ఉన్నారు. అదే దవాఖానలో తమ తల్లి అనాథ శవంగా పడి ఉందనే విషయం తెలియదు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలో పోలీసుల నిర్లక్ష్యం%ా% సమన్వయ లోపాన్ని స్పష్టంగా చెబుతున్న హృదయ విధారకరమైన సంఘటన ఇది%ా% బాధితుల కథనం ప్రకారం.. నల్గొండ జిల్లా పెద్దవూర మండలం ఊట్లపల్లి గ్రామానికి చెందిన మల్గిరెడ్డి వెంకటనర్సమ్మ(75)కు ఇద్దరు కొడుకులు మల్గిరెడ్డి కృష్ణారెడ్డి, మల్గిరెడ్డి బుచ్చిరెడ్డి. ఈ నెల 8వ తేదీ కృష్ణారెడ్డికి కిడ్నీ, గుండె సంబంధిత ఇబ్బందులు ఉండడంతో చికిత్స కోసం ఉస్మానియా దవాఖానలో చికిత్స కోసం చేరాడు. ఆయన వద్ద తల్లి నర్సమ్మ, చిన్న కొడుకు బుచ్చిరెడ్డి ఉన్నారు. దవాఖానలో ఉండలేకపోయిన ఆమె 10వ తేదీ ఉదయం 7.45 నిమిషాల ప్రాంతంలో చిన్న కొడుకు టిఫిన్ కోసం బయటకు వెళ్లగా ఎవరికీ చెప్పకుండా అక్కడి నుంచి సొంత ఊరికి పోదామని బయటకు వెళ్లింది. 5 నిమిషాల వ్యవధిలోనే చిన్న కొడుకు బుచ్చిరెడ్డి అక్కడకు వచ్చే వరకు తల్లి కన్పించలేదు. అక్కడున్న వారు 'మీ అమ్మ బ్యాగ్ తీసుకొని వెళ్లిపోయిందం'టూ చెప్పారు. ఆమె వద్ద ఫోన్ లేకపోవడం.. హైదరాబాద్‌పై అవగాహన లేకపోవడం, ఆమె సొంత గ్రామం, సొంత ఊరు చుట్టు పక్కల ఊర్ల పేరు మాత్రమే ఆమెకు తెలుసు, వృద్ధురాలు కావడంతో తల్లి ఎక్కడ పోతుందోనని దవాఖానాల పరిగెత్తుతూ కలియ తిరుగుతూ పక్కనే ఉన్న అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌కు 8 గంటల ప్రాంతంలోనే వెళ్లి తన తల్లి కన్పించకుండా పోయిందంటూ ఫిర్యాదు చేశాడు. 'సార్ వెంటనే సీసీ కెమెరాలు చూస్తే ఇక్కడక్కడే ఉంటుందని బతిమాలాడు.. లేదు.. మీరు వెళ్లి దవాఖాన పరిసర ప్రాంతాల్లో బాగా చూసి రండంటూ బుచ్చిరెడ్డిని పోలీసులు అక్కడి నుంచి పంపించారు.

# గచ్చుబావి దగ్గర జాతీయ రహదారి రోడ్డు కౌంటింగ్ చేసి బస్వాపురం ప్రాజెక్టు నీళ్లను రైతాంగానికి అందించాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్

**భువనగిరి, ఆగష్టు 22(క్రైమ్ మిర్రర్):** రాయగిరి పరిధిలోని గచ్చుబాయి దగ్గర జాతీయ రహదారి రోడ్డును కటింగ్ చేసి బస్వాపురం ప్రాజెక్టు నుండి నీళ్లు రావడానికి తీసిన కాల్వను పూర్తిచేసి భువనగిరి మండల పరిధిలోని గ్రామాల చెరువులు నింపి రైతాంగానికి సాగునీరు అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శుక్రవారం సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో బస్వాపురం ప్రాజెక్టు కాలువ నీళ్లు పోవడానికి గచ్చుబావి దగ్గర జాతీయ రహదారి రోడ్డు కటింగ్ చేసి బ్రిడ్జి నిర్మాణం చేస్తున్న ప్రాంతాన్ని సిపిఎం నాయకత్వం, రైతులతో కలిసి పరిశీలన చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ప్రాజెక్టు నుండి భువనగిరి మండలంతోపాటు వలిగొండ, రామన్నపేట, చౌటుప్పల్, నారాయణపురం మండలాల్లోని రైతాంగానికి సాగునీరు అందించడానికి ప్రధాన కాలువ పూర్తి అయి రెండు, మూడు సంవత్సరాలు గడుస్తున్న భువనగిరి ప్రధాన జాతీయ రహదారి రోడ్డు కటింగ్ చేసి బ్రిడ్జి నిర్మాణం చేసి కాలువ నుండి కింది భాగం నీళ్లు పోవడానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నర్సింహ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రోడ్ కటింగ్ పనులు రెండు సంవత్సరాల నుండి ఎందుకు పూర్తి కావడం లేదని మూడు నెలల్లో పూర్తి చేస్తామన్న స్థానిక శాసనసభ్యులు హామీ ఎందుకు అమలు కావడం లేదని అన్నారు. జిల్లా అధికారులు, కాంట్రాక్టర్ ఎందుకు స్పందించి త్వరితగతిన పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా త్వరితగతిన పనులు పూర్తి చేసి పెంచికల్ పహాడ్,



రామకృష్ణాపురం, బాలంపల్లి, రామచంద్రపురం, చందుపట్ల, వీరవెల్లి, గౌస్ నగర్ గ్రామాలకు సంబంధించిన చెరువులు నింపి రైతాంగానికి సాగునీరు అందించాలని సూచించారు. నీరు వస్తే భూమి సాగులోకి వచ్చి రైతులతో పాటు వ్యవసాయ కూలీలకు, వృత్తిదారులకు పనులు దొరుకుతాయని దాని ద్వారా తమ కుటుంబాలను పోషించుకుంటారని తెలిపారు. ఇప్పటికైనా పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్ , మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య , పెంచిలపహాడ్ శాఖ కార్యదర్శి సుబ్బురు పోషయ్య , సిపిఎం నాయకులు , రైతులు కొండ మహేష్ , డోప్ప యాదగిరి, డోప్ప రాములు, కోట సోమయ్య, బీమర ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి ..!



- డీజే లకు అనుమతి లేదు..
- టీఎస్పి పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలి.. - ఇన్స్పెక్టర్ నరహరి.

**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** శాంతియుత వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని కేశంపేట ఇన్స్పెక్టర్ నరహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బి ఎస్ వై ఫంక్షన్ హాల్ లో ఇన్స్పెక్టర్ నరహరి ఆధ్వర్యంలో మండల కేంద్రం తో పాటు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, వినాయక కమిటీ సభ్యులతో శాంతి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భక్తి భావంతో ఉండి, ఎలాంటి విభేదాలకు పోకుండా శాంతియుతంగా జరుపుకొని, ఎదుటివారికి సహకరించాలన్నారు. వినాయక మండపాల కమిటీ సభ్యులు ప్రతి విషయాన్ని సంబంధిత అధికారులకు తెలుపాలని అధికారులు ఉన్నది ప్రజల కోసమే అని గుర్తించుకోవాలన్నారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారు తప్పని సరిగా పోలీసులు పంపే లింక్ ద్వారా మీ సేవలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. దీంతో మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక మండపాల వద్ద పోలీసు పహారా ఉంటుందని, పాయింట్ బుక్ లు ఏర్పాటు చేసి రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు. పండగల వేళ ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని మన పండగ సమాజంలో ఇతరులకు ఇబ్బందిగా మారకుండా చూసుకోవాలని సూచించారు. వినాయక మండపాల దగ్గర యువకులు మద్యం, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వినాయక నిమజ్జనం సమయంలో యువకులు మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నొద్దని సూచించారు. కులమతాలకు అతీతంగా పండగలు నిర్వహించుకుంటూ కుటుంబ సభ్యుల మాదిరిగా అందరూ కలిసి మెలసి జరుపుకోవాలని అన్నారు. డీజేల ద్వారా వయసు పైబడిన వారితో పాటు అనారోగ్యంగా ఉన్నవారికి గుండె పోటు వచ్చే అవకాశం ఉందని ఈ విషయంలో యువకులు స్వచ్ఛందంగా వారి ఆలోచనలను విరమించుకోవాలని తెలిపారు. విగ్రహాల ఎత్తు ఎక్కువగా ఉండటంతో విద్యుత్ తీగలకు తగిలే అవకాశం ఉంటుందని మండపాల నిర్వాహకులు ఈ విషయాన్ని గ్రహించాలన్నారు. వినాయక నిమజ్జన వేడుకల్లో నిర్వాహకులు మద్యం తాగిన వారికి వాహనాల డ్రైవింగ్ బాధ్యత అప్పజెప్పకుండా చూసుకోవాలన్నారు. చెరువుల వద్ద వినాయక నిమజ్జనం సమయంలో అధికారులకు తెలియజేయాలని, ప్రతి వినాయకుని గ్రామంలో ఒకే చెరువు వద్ద నిమజ్జనం చేసే విధంగా సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా సమస్యలు ఉంటే అధికారులకు వెంటనే తెలియజేయాలన్నారు. అధికారులు ఎప్పుడూ అందుబాటులోనే ఉంటారన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఆజం అలీ, ఇంచార్జి ఎంపీడీఓ కిష్టయ్య, ఎస్ ఐ రాజ్ కుమార్, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఏఈ సాయి, ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ ఆర్గానిక్ హెల్త్ కిట్స్ పంపిణీ

**ఆమనగల్లు క్రైమ్ మిర్రర్ :** మండలంలోని మేడిగడ్డ తండాలోవిజయవంతంగా హెల్త్ క్యాంప్ నిర్వహించిన అనంతరం గ్రామ ప్రజల ఆరోగ్యం మరియు మారుతున్న జీవనవిధానాలనుదృష్టిలో ఉంచుకొని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు TASK-C.O.O సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చినఆర్గానిక్ హెల్త్ కిట్స్ మేడిగడ్డగ్రామస్తులకు పంపిణీ చేసిన ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మల్లేశ్ నాయక్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీను నాయక్ పాల్గొన్నారు.

# సంస్థాన్ లో ఘనంగా చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు

- చిరంజీవి అభిమాన,సేవాసమితి అధ్యక్షులు పాలకూర్ల యాదయ్య గౌడ్(సూర్య) ఆధ్వర్యంలో



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పద్మ విభూషణ్,జాతీయ ఉత్తమ నటుడు,మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో నారాయణపురం స్థానిక చౌరస్తాలో ఆయన అభిమానులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి,కేక్ కట్ చేయించి మెగాస్టార్ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పాలకూర్ల యాదయ్య గౌడ్,(సూర్య),మాట్లాడుతూ చిరంజీవి బ్లడ్ బ్యాంకు ను ఏర్పాటు చేసి ఎంతోమంది అనారోగ్యాలకు రక్తదాన శిబిరాలు నిర్వహించారని,ఎంతోమంది పేదలకు మేలు చేశారని తెలియజేశారు. ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దూసరి నారాయణ గౌడ్,సురపెల్లి శివాజీ,దూసరి వెంకటేష్ గౌడ్,సంస్థాన్ నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ,పల్లె ఆనంద్ గౌడ్,రాసాల ఆంజనేయులు సాగర్,ఒరుగంటి లింగస్వామి,బద్దం లింగస్వామి(స్టాలిన్), రిపోర్టర్ సికిలమెట్ల ప్రభాకర్, సింగం కృష్ణ,చిలివేరు శంకర్,జనగాం నరసింహ్మ, వడ్డేపల్లి రాములు,గొల్లూరి మహేష్, రాపర్తి బిక్షం గౌడ్, చెరుకుపల్లి నారాయణ, అభిమానులు, ప్రజలు, తదితరులు,పాల్గొన్నారు.



# వనపర్తి మండల గౌడ సంఘం నూతన కమిటీ



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పలుస శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వనపర్తి మండల గౌడ సంఘంనూతన కమిటీ ని ఏర్పాటు చేశారు మండల గౌడ సంఘం అధ్యక్షునిగా తిరుపతయ్య గౌడ్.ఉపాధ్యక్షులుగా కాటమొని శరత్ గౌడ్, కె.ఖాసీం గౌడు ప్రధాన కార్యదర్శిగా జి.అశోక్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. రవీందర్ గౌడ్. కోశాధికారి కాట గౌని శ్రీనివాస్ గౌడ్, గౌరవాధ్యక్షులు గా బి.శ్రీనివాస్ గౌడ్ ఆర్. రాములు గౌడ్. సంఘం సలహాదారులు అర్. సూర్యం గౌడ్ను ఎన్నుకున్నారు.అనంతరం వనపర్తి మండల యూత్ అధ్యక్షుడు గా బాధ గౌని సురేష్ గౌడ్. వనపర్తి మండల యూత్ గౌడ సంఘం యూత్ ప్రధాన కార్యదర్శిగా ఆర్ గంగాధర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పడిన మండల కమిటీకి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి ఘనంగా శాలువాతో సన్మానం చేశారు జిల్లా గౌడ సంఘం తరపు నుండి వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గౌరవ సలహాదారులు పి.నరసింహ గౌడ్,ఆంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షులు.స ˊంగమేశ్వర గౌడ్, కె.కృష్ణ గౌడ్. ప్రధాన కార్యదర్శి... రామన్ గౌడు ,,, వర్కింగ్ ప్రెసిడెంట్ పులిజాల బాలరాజు గౌడ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కల నరేందర్ గౌడ్,, జాయింట్ సెక్రెటరీ లు తిలకేశ్వర్ గౌడ్,కొండ శ్రీనివాస్ గౌడ్,మీడియా కన్వీనర్ సారే పురేందర్ గౌడ్. వనపర్తి పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు బత్తుల వినోద్ గౌడ్, వనపర్తి మండలం సభ్యులు తిరుపతయ్య గౌడ్ అశోక్ గౌడు రాములు గౌడ్ శరత్ గౌడ్,రవీందర్ గౌడు మండల సభ్యులు పానగల్ మండల సభ్యులు రాజవర్ధన్ గౌడ్ ,,శరత్ గౌడ్ అశోక్ గౌడ్ పాల్గొన్నారు

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి బిజెపి నాయకులను ముందస్తుగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్ ఆరోపించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఆయన హెచ్చరించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బోడ నర్సింహ, నాయకులు కృష్ణ గౌడ్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్, సురేందర్ గౌడ్, నరేష్ గౌడ్, శ్రీధర్, బలరాం లు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. హైదరాబాద్ లో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని, ఈమధ్య కాలంలో జరిగిన హిందూ ఉత్సవాలలో అమాయకులైన యువకులు చనిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధత నిర్లక్ష్య వైఖరికి చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలను పక్కన పెట్టి ప్రభుత్వ పరిపాలన పైన దృష్టి సారించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# లబ్దిదారునికి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందచేత



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కడ్తాల్ మండలం రేఖ్యా తండా గ్రామానికి చెందిన నేనావత్ రమేష్ నాయక్ కు ముఖ్యమత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ముప్పై రూ.35 వేల చెక్కును కడ్తాల్ మండలం రేఖ్యా తండా గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాత్లావత్ శ్రీను నాయక్, స్థానిక నాయకులు కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ శుక్రవారం లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, స్థానిక నాయకులు సహకారం ద్వారా మంజూరైన చెక్కును నేనావత్ రమేష్ నాయక్ కి అందచేయడం జరిగిందన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనారోగ్యం పాలైన పేదలకు సిఎంఆర్ఎఫ్ డబ్బులు చేయుతనిస్తుందని తెలిపారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మందికి ఆర్థికంగా చేదోడుగా నిలిచిందని అన్నారు. అర్హులైన వారందరికీ సిఎంఆర్ఎఫ్ సంక్షేమ పథకాలతో పాటు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ అనేక సంక్షేమ పథకాలు అందిస్తూన్నామని చెప్పారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో ప్రజలకు అవసరమయ్యే సంక్షేమ పథకాలను రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక తెలంగాణ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పవన్ నాయక్, రాజు నాయక్, వినోద్, నవీన్, గణేష్, వీణ, వినోద్, పాండు, రాజ్య, వినోద్ నాయక్, నరేష్, బబ్లు, వినోద్, వీణా, మణికిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ..

**కేశంపేట, (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ యువ నాయకులు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రత్యేక అధికారి మండల విద్యాధికారి చంద్రశేఖర్ చేతుల మీదుగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులను శుక్రవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, గ్రామ యువత పెద్దలు కలిసి విద్యార్థులను ప్రోత్సహించి పిల్లల భవిష్యత్ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో ఆదర్శనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుచరిత, షహీన్, గ్రామ కార్యదర్శి మురళి, గ్రామస్తులు కొండల్ రెడ్డి, యాదయ్య, మల్లేష్, గురుప్రసాద్, వెంకటయ్య, శ్రీకాంత్, రవి, రాజేందర్, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, వీరేష్, మైబెల్లి తదితరులు పాల్గొన్నారు.

# నరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి..

- ఉమ్మడి పాలమూరుఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి.

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** పానకాల లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరూ ఉండాలని, ప్రజలను సుఖ సంతోషాలతో చూడాలని ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి వేడుకున్నారు. శుక్రవారం మండల సంతాపూర్ గ్రామ పరిధిలో ఉన్న శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని, మాట్లాడుతూ ప్రజలందరూ భక్తి భవాని పెంపొందించుకోవాలన్నారు. ఇలాంటి పవిత్రమైన కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకమన్నారు. భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవం లో పాల్గొని నరసింహస్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంతపూర్ మాజీ సర్పంచ్ వరలక్ష్మి ప్రభాకర్ రెడ్డి, పాపిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల వెంకటేష్,సాజీద్,నరేందర్ రెడ్డి,కొత్తపేట జగన్ రెడ్డి, యాదయ్య గౌడ్, క్రిష్ణ, రజినీకాంత్ గౌడ్ గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు





# అక్రమ అరెస్టులు సరికావు..

బిజెపి నాయకులు నరేందర్ రెడ్డి..

**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసే వారిని అక్రమంగా అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదనిభారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిహెచ్ఎంసి కార్యాలయం ముట్టడిని నేపథ్యంలో మండల బిజెపి నాయకులను ముందస్తు చర్యగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా జిహెచ్ఎంసి అధికారులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఆస్తి ప్రాణనష్టాలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి సంఘటనల పైన బిజెపి నాయకులు శాంతియుతంగా జిహెచ్ఎంసి కార్యాలయం ముందు శాంతియుతంగా నిరసన తెలుపుదా మంటే పోలీస్ అధికారులు అక్రమ అరెస్టు చేయడం సరికాదన్నారు. హైదరాబాదులో క్రిందకు వేలాడే కరెంటు వైర్లు చెట్ల కొమ్మలు డ్రైనేజీలు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి ఇటీవల జరిగిన సంఘటనలు ప్రాణనష్టానికి బాధ్యత వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మున్నూరు యుగంధర్, మల్లేష్, మహేష్ మరియు కార్యకర్త నాయకులను కార్యకర్తలను అరెస్ట్ చేయడం జరిగింది.

# కాంగ్రెస్ వైఫల్యాలపై బీజేపీ సచివాలయం ముట్టడి

పోలీసుల అరెస్టును ఖండించిన -బిజెపి పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి చిలువేరు దుర్గయ్య

**గట్టుప్పల్, ఆగష్టు 22(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సచివాలయం ముట్టడి కార్యక్రమం చేపట్టిన సందర్భంలో, రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలపై పోలీసులు ముందస్తు అరెస్టులు, అక్రమ అరెస్టులు చేయడం తీవ్రంగా ఖండించబడింది. ఈ సందర్భంగా గట్టుప్పల్ మండలం బిజెపి పార్టీ జిల్లా మాజి కార్యదర్శి చిలువేరు దుర్గయ్య మాట్లాడుతూ, "ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి చేసిన పోలీసులు అరెస్టులు, నిర్బంధాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ప్రజల కోసం, రైతుల కోసం, నిరుద్యోగుల కోసం పోరాటం ఆపబడదు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఎప్పటికీ ఆపలేరు" అని స్పష్టం చేశారు. బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడుతూ, "ప్రజల సమస్యల పరిష్కారంలో విఫలమైన ఈ ప్రభుత్వం అవినీతికి, అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతోంది. దీనిపై ప్రజా పోరాటం మరింత ఉధృతం అవుతుంది" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు నాగులగాని శ్రీనివాస్, ఈడేం రాజు, విరమళ్ళ రాజుగౌడ్, శ్రీశైలం, శంకర్, యాదగిరి,బిక్షం , రమేష్ ,రాజు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అప్తమిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

**క్రైమ్ మిర్రర్, తుర్కయంజాల్:** ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ లో ఇటీవల ఆకస్మికంగా చనిపోయిన కోడూరు భాష కుటుంబానికి చిన్ననాటి మిత్రులు అండగా నిలిచారు. యాచారం మండలం చిన్నతూండ్ల జిల్లా పరిషత్ స్కూల్ లో 2000-2001లో టెన్త్ చదివిన తోటి స్నేహితులు భాష భార్య అనితకు రూ.55వేలు అందజేసి ఆ కుటుంబానికి చేయూతనందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో కలిసి ఇన్నాళ్లు ఉన్న భాష ఇప్పుడు తమతో లేకపోవడం బాధాకరం అన్నారు. భాష కుటుంబాన్ని ఆదుకోవడం తమ బాధ్యత అని అన్నారు. రానున్న కాలంలో ఆయన కుటుంబానికి, పిల్లల భవిష్యత్తు కోసం తోడ్పాటు నందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల భాస్కర్ చారి, ఈసరి మహేందర్, గడ్డం నర్సింహా రెడ్డి, సామర్తి జగన్, అందె అమరేందర్ అనుమాండ్ల జగన్, ఎన్.రాజు, శ్యామల గణేష్, యెర్నాగి రాజు, బి. కృష్ణంరాజు, కటికపల్లి రాజు, కంకర్ల గణేష్,



జక్కుల వెంకటేష్, పూజారి యాదగిరి, చేగూరి అశోక్, అంతారం ప్రభాకర్ రెడ్డి, అర్థం స్వప్న, కొంపోజు పాండు, సామర్తి యాదగిరి, పోలిశెట్టి నరేష్, దొడ్డి రమేష్, బోడ రమేష్, కె. రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. శుక్రవారం మంగపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో క్లాసు రూమ్ లను, డైనింగ్ హాలును పరిశీలించారు. విద్యార్థులతో సబ్జెక్టుల వారీగా వివరాలు అడిగి తెలుసుకొని, తెలుగు,ఇంగ్లీష్ పై పట్టు సాధించాలని మంచిగా చదువు కొని పోటీతత్వంతో ముందుకు వెళ్తూ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లాలో విద్య, వైద్యం సంక్షేమ హాస్టల్ లో జిల్లా అధికారులచే ఆకస్మికతనిఖీలు చేపట్టడం జరుగు తుందని తనిఖీలు చేపట్టినప్పుడు ఉద్యోగులు అందుబాటులో లేకపోయిన హాస్టల్ లో



మెను అమలు చేయకపోయిన సిబ్బంది విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్,ఎంపిఓ శ్రీనివాస్,మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ స్వప్నిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద,సూపర్వైజర్స్ ముత్తమ్మ, పద్మ,పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఈనెల 28న జరగబోయే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 22(క్రైమ్ మిర్రర్):** భారతీయ జనతా పార్టీ మండల పదాధికారుల సమావేశం బిజెపి మండలాధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందినందుకు నిరసనగా,మండలంలోని స్థానిక సమస్యలైన సాగునీరు, లింకు రోడ్లు,ఇతరత్రా సమస్యలపై ఈనెల 28న సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టబోతున్నామని దానికోసం మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మండల పదాధికారులు జిల్లా పదాధికారులు శక్తి కేంద్ర ప్రబారీలు ప్రముఖులు భూత్ అధ్యక్ష,కార్యదర్శులు మరియు సీనియర్ నాయకులందరూ తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, ఓ బి సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,భాస్కర నరసింహ,వంగరి రఘు,దాసోజు వెంకటాచారి,బండమీది కిరణ్,చిలువేరు వెంకటేష్,నందగిరి జగత్ కుమార్,ఎలిజాల శీను,కట్కూరి వెంకటేష్ గౌడ్,బద్దం యాదయ్య గౌడ్,గూడూరు మంజునాథ్ రెడ్డి, సుర్వి లింగస్వామి గౌడ్,గంజి సునీల్,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు





- రాజేశ్వరి ఫౌండేషన్ అనాథ వృద్ధాశ్రమంలో ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామారావు ఆధ్వర్యంలో భోజనం, పండ్లు, స్వీట్స్ పంపిణీ.
- వృద్ధులకు అందజేసిన కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, జాయింట్ సెక్రటరీ నాగుల అంజిబాబు.

**కూకట్ పల్లి, ఆగస్ట్ 22 (క్రైమ్ మిర్రర్):** శేర్లింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ పరిధిలోని రాజేశ్వరి ఫౌండేషన్ అనాథ వృద్ధాశ్రమంలో పద్మ భూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామారావు, కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. అనంతరం వృద్ధులకు అన్న సమారాధన భోజన కార్యక్రమం, పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాకయ్య మాట్లాడుతూ సినిమా, సమాజం, ప్రజా జీవన రంగాలలో విశిష్టమైన సేవలు గర్వకారణమే కాకుండా స్ఫూర్తిదాయకంగా నిలిచాయని అన్నారు. ఆయన తెలుగు సినిమాకు చేసిన సేవలు, అందించిన వినోదం ఎప్పటికీ మరిచిపోలేనిదని కొనియాడారు. అలాగే రాజకీయ రంగం నుంచి పలువురు నేతలు కూడా చిరంజీవి సేవాభావం, ప్రజల పట్ల ఆయన చూపిన మమకారం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చిరంజీవి ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటూ హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మురళి తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండలంలో ఉపాధి హామీ పనుల జాతర



**గుండాల క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా :** గుండాల మండలం అనంతారం,సీతారాంపురం గ్రామాలలో ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో దేవేందర్ రావు పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం బడ్జెట్లో రైతులకు పశువుల కొట్టాలు,ఇంకుడు గుంతలు సీతారాంపురం గ్రామానికి మంజూరు అయ్యాయని లబ్ధిదారులు వాటిని నిర్మాణం చేసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటికి తప్పకుండా ఇంకుడు గుంత పెట్టుకోవాలని అన్నారు. ఉత్తమ ఉపాధి హామీ వర్కర్ గా జోగు ఐలయ్య, గ్రామపంచాయతీ ఉత్తమ వర్కర్ గా పాచిల్ల నరసింహలకు ఎంపీడీవో ఘనంగా సన్మానం చేశారు. లబ్ధిదారులు బొడిగే యాదగిరి ఇంటి వద్ద ఇంకుడు గుంతకు ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ దయాకర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ యాకూబ్ పాషా బేగం, కారోబార్ గంజి వెంకటేశం, అంగన్వాడి టీచర్ జీవాని, ఆశా వర్కర్లు కవితా, లావణ్య, గ్రామపంచాయతీ సిబ్బంది నాగరాజు, నరసింహ, బుచ్చమ్మ, రేఖ, తదితరులు పాల్గొన్నారు.







## పనుల జాతర సందర్భంగా గ్రామసభలు

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. నూతనకల్ జీపీ లో పశువుల కొట్టం కట్టుకొనుటకు శంకుస్థాపన,ఉపాధి పనులలో ఎక్కువ రోజులు చేసిన కూలీలకు సన్మానం చేశారు.మండలకేంద్రములో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోశారు. గుండ్ల సింగారం కేజీబివి లో రెయిన్ వాటర్ స్టాక్చర్ పనులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలు నాయక్, ఎంపీడీవో సునీత,తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఎంఈవో రాములు నాయక్ , ఏపీవో శ్రీరాములు, టెక్నికల్ అసిస్టెంట్ స్వరూప,పంచాయితీ కార్యదర్శి రాగి చలమయ్య శర్మ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై సర్వే



**నూతనకల్( క్రైమ్ మిర్రర్) :** మండల కేంద్రంలో తోట్ల మన్సూర్ భవన్ లో శుక్రవారం సిపిఎం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు హాజరై మాట్లాడుతూ స్థానిక సమస్యల పైన అన్నీ శాఖలపై ఈనెల 23 నుండి 31 వరకు సమన్వయ%శీ%తొ సర్వే నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.మండల కేంద్రం నుండి వెంకేపల్లి వరకు బిటి రోడ్డును పునః నిర్మించాలని, రైతులకు యూరియా కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మండల కమిటీ సభ్యులు తోట్ల లింగయ్య బత్తుల జనార్ధన్ చూడి మధు సుధానరెడ్డ్ బొజ్జ శ్రీనివాస్ బత్తుల తిరుమలేష్. కందాల కృష్ణా రెడ్డి గాజుల జానయ్య గజ్జల శ్రీనివాస్ రెడ్డి అంజపల్లి లక్మీయ్య పాల్గొన్నారు.

## అనంతారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించిన ఎంపీడీవో దేవేందర్ రావు

**గుండాల క్రైమ్ మిర్రర్ ,యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని అనంతారం గ్రామంలో గుండాల ఎంపీడీవో పి దేవేందర్ రావు నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి గృహాలు నిర్మించుకుంటున్న కుటుంబ యజమానులతో మాట్లాడి ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రతి ఒక్క లబ్ధిదారుడు వెంటనే పనులు పూర్తిచేసి బిల్లులు తీసుకోవాలని అన్నారు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని త్వరగా నిర్మాణం పనులు పూర్తి చేసినట్లయితే వెంటనే బిల్లు చెల్లిస్తామని అన్నారు పంచాయతీ కార్యదర్శి హౌసింగ్ ఏఈ సహకరించి వెంటనే ఇల్లు నిర్మాణం పనులు పూర్తి చేయించి బిల్లులు చెల్లించాలని అన్నారు

## ఘనంగా రాజా బహదూర్ వెంకట్రామా రెడ్డి157 జయంతి

**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:** కొందుర్గు మండల పరిధి లోని రాజా బహదూర్ వెంకట్ రామా రెడ్డి 157 జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి వారికి ఘనంగా నివాళ్ళు అర్పించారు రెడ్డి బంధు మిత్రులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు హైదరాబాదు నవాబుల పరి పాలనలో 10 సంవత్సరాలు కోత్వాల్ గా పని చేసి హైదరాబాదులో శాంతిభద్రతలను కాపాడుతూ, ఎన్నో సంస్కరణలను చేయడం జరిగింది అని, ఆయన పదవీ విరమణ అనంతరం చెందాల రూపంలో ఆబిట్స్ లో రెడ్డి కాలేజీ రెడ్డి హాస్టల్, నారాయణగూడలో మహిళ కాలేజ్ మహిళ హాస్టల్ లను కట్టించి రెడ్డి కులస్తులకే కాకుండా ఇతర కులస్తుల విద్యార్థులకు కూడా చదువుకునే అవకాశాలు ఇచ్చి అందులో చదువుకున్న విద్యార్థులుగా జాతీయస్థాయిలో ఎంతోమంది ఉన్నత స్థానంలో ఉన్నారు అన్నారు. వారు చేసిన కృషి ఫలితంగా ఎంతోమంది విద్యార్థులు ఈరోజు రెడ్డి హాస్టళ్ల లో ఎంతో మంది చదువు కొంటున్నారు అన్నారు.. వారు జీవిత కాలం లో నిరాడంబ రంగా జీవించారు అన్నారు.. వారి స్పూర్తినీ కొనసాగించాలి అని వారికి జోహార్లు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న కొందుర్గు మండల రెడ్డి సేవా సమితి మాజి అధ్యక్షులు మంగన్న గారి బలవంత్ రెడ్డి, మాజి రెడ్డి సేవా సమితి మండల ప్రధాన కార్యదర్శి ఎలుగంటి శ్రీధర్ రెడ్డి,మంగన్న గారి శేఖర్ రెడ్డి, చేగూరీ గణేష్ రెడ్డి,మంగన్న గారి సురేందర్ రెడ్డి,గుమ్మల మైపాల్ రెడ్డి,చెగూరి భూపాల్ రెడ్డి,మంగన్న గారి శ్రీనివాస్ రెడ్డి,గుమ్మల అనీల్ రెడ్డి, కల్యాణ్ రెడ్డి, నవాజి రెడ్డి, పద్మా రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## మీ అక్రమ అరెస్టులకు బెదిరేదిలేదు

- శాంతియుతంగా నిరసన తెలిపితే అడ్డుకుంటారా?
- కాంగ్రెస్ ఖతం అయితేగానీ, సమస్యలకు పరిష్కారం దొరకదు!
- బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి



**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:** హైదరాబాద్ జిహెచ్ఎంసిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బిజెపి ఆధ్వర్యంలో తలపెట్టిన సేవ్ హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు బిజెపి నాయకులను హౌస్ అరెస్టులు చేయడం తగదని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నాళాలు పొంగడం, రోడ్లు కుంగడం, గల్లీలలో విద్యుత్తు తీగల సమస్యలతో పలువురు చనిపోవడం, కుక్కల బెడదతో తీవ్ర ఇబ్బందులు, చినుకు పడితే చాలు తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు, అంతర్గత మురుగు కాలువలు, త్రాగునీరు సమస్యలు, రోడ్ల డ్యామేజీతో సతమతం అవుతున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ శాంతియుతంగా నిరసన తెలపడానికి పిలుపునివ్వగా, దానిని అడ్డుకోవడం కోసం పోలీసులను ఉసిగొలిపి మమ్మల్ని ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తే తప్ప సమస్యలకు పరిష్కారం దొరకదని, తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డే చివరి ముఖ్యమంత్రి అని, భారతీయ జనతా పార్టీ రాబోయే రోజుల్లో అనేక మార్గాల్లో పోరాటాలను ఉధృతం చేస్తుందని పేర్కొన్నారు. బిజెపి చేస్తున్న పోరాటాలకు ప్రజలంతా మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

## బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు రావాలంటు మంత్రులకు ఆహ్వానం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** వినాయక చవితి సందర్భంగా బాలాపూర్ లో నిర్వహించే గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గణనాధుని దర్శించుకోవాలంటు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ పరిశ్రమ-వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రోడ్డు మరియు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి లను బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, హెల్మెటి అమరేందర్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలునాయక్, ఎర్ర జైహింద్, జంగయ్య, టేకుల శశిధర్ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, నరహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

- గుండాల ఎస్సై తేజం రెడ్డి



**గుండాల క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా :** గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలను పిలిపించి పోలీస్ స్టేషన్ ఆవరణలో స్థానిక ఎస్సై తేజం రెడ్డి మీటింగ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా,ఆయన మాట్లాడుతూ.గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని డిజేలకు ఎలాంటి అనుమతి లేదని తొమ్మిది రోజులలో నిమజ్జనం చేసుకునే విధంగా ఏర్పాటు చేసుకోవాలని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరిగిన క్రిమినల్ చర్యలు తీసుకోబడునని ఎక్కువ ఎత్తులో పెట్టుకోకుండా కరెంటు వైర్లకు తగలకుండా జాగ్రత్తగా చూసుకోవాలని పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో, ఏఎస్ఐ ప్రకాష్ ఇమ్మడి దశరథ గుప్త,పొన్నగాని నారాయణ, దార సైదులు,వంగూరి మల్లేష్,కొండలరావు, రాజరత్నం,లక్ష్మీనారాయణ, మద్దేపురం రాజు,సింగారం ఉప్పలయ్య,పోలీస్ సిబ్బంది నరేష్ సైదులు జహంగీర్ శ్రీనివాస్ శంకర్ వసంతరావు తదితరులు పాల్గొన్నారు

## చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు అంగన్వాడి పునాది

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** చిన్నారుల ఉజ్వల భవిష్యత్‌కు అంగాన్‌వాడీ కేంద్రాలే పునాదులని సీడీపీవో శ్రీవాణి, ఏసీడీపీవో సాయి గీత అన్నారు. శుక్రవారం మండలంలోని చిల్పకుంట్ల అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను అందించడం జరుగుతుందని, మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు తల్లిదండ్రులు పంపించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సోమయ్య, అంగాన్‌వాడీ టీచర్లు రేణుక, అన్నపూర్ణ ఆశా కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.





## పాక్షికంగా మర్వాడి గో బ్యాక్ బంద్

**అమనగల్లు క్రైమ్ మిర్రర్ :** అమనగల్లులో మార్వాడి గో బ్యాక్ నినాదం తో ఓయూ జేఏసీ ఇచ్చిన పిలుపునకు మద్దతుగా వ్యాపారస్తులు శుక్రవారం బంధు పాటించారు శుక్రవారం అమనగల్లులో వారాంతపు అంగడి కావడం తో బంధు పాక్షికంగానే కొనసాగింది ఉదయం వ్యాపారస్తులు బంధులో పాల్గొన్నప్పటికీ మధ్యానం తరువాత బంద్ పాక్షికంగా కనిపించింది ఈసందర్భంగా వ్యాపారస్తులు మాట్లాడుతూ అమనగల్లు పట్టణ కేంద్రంలో మార్వాడీలు తమ వ్యాపారాలను విస్తరించుకుంటున్నారని ఈ క్రమంలో తమ జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారుతుందని ఈ ఉద్యమం చేపట్టినట్లు తెలిపారు మార్వాడీలు తమ ఇష్టం వచ్చినట్లు తమ వ్యాపారాలను విస్తరించుకుంటమంటే ఉద్యమం తీవ్రతరం చేస్తమని హెచ్చరించారు



# మార్వాడి గో బ్యాక్

- వర్తక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా షాపులు బందు

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 22(క్రైమ్ మిర్రర్):** ఓయూ జెఏసి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మార్వాడి గో బ్యాక్,నినాదంతో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో వర్తక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా షాపులు బంధు నిర్వహించిన వ్యాపారస్తులు.ఈ సందర్భంగా వర్తక సంఘం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని మండల కేంద్రాల్లో గ్రామాలలో పూర్తిగా వ్యాపారస్తులు మార్వాడీలు కావడంతో ఎన్నో సంవత్సరాలుగా స్థానికులమైన మేము వ్యాపారాలని నమ్ముకుని కొనసాగిస్తున్నామని అన్నారు.వీరి వల్ల మా జీవనం ప్రశ్నార్ధకంగా మారిందని మునుముందు తమ వ్యాపారాలు కొనసాగుతాయా లేవో నన్న నమ్మకం కూడా కలగడం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్తకసంఘం,వ్యాపారస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజా బహదూర్ వెంకట్రామ్ రెడ్డి జయంతి వేడుకలు




**కూకట్ పల్లి, ఆగస్ట్ 22 (క్రైమ్ మిర్రర్) :** శ్రీ రాజా బహదూర్ వెంకట్రామ్ రెడ్డి జయంతి వేడుకలు శుక్రవారం కూకట్ పల్లి డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘంలో ఘనంగా జరిగాయి. పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వెంకట్రామ్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడుతూ వెంకట్రామ్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగు జడల్లో నడవలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులు గంగన్నగారి. హనుమంత రెడ్డి, భగవంత రెడ్డి, దాకూరి.తిరుపతిరెడ్డి , డి. సాయిరెడ్డి, రాజనర్సింహారెడ్డి, హెచ్ రాజరెడ్డి, శరత్ రెడ్డి, బుచ్చిరెడ్డి, జాల శంకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి,సురేష్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ద కాలంగా నిర్లక్ష్యానికి గురైన సుల్తాన్పూర్ గ్రామం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** రంగారెడ్డి జిల్లా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామం దశాబ్ద కాలంగా నిర్లక్ష్యానికి గురికావడంతో గ్రామ ప్రజలు ఎటువంటి సౌకర్యాలు పొందలేకపోతున్నారని ఆరోపించిన బిజెపి నాయకులు. ఈ సందర్భంగా బడంగ్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 1989లో నిర్మించబడిన అంగన్వాడి భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో గోడలు పాడైపోవడం, పైకప్పు లీక్ అవడం, శుభ్రత లేకపోవడం, చెత్తతో నిండిన తరగతి గదులు, ఉపయోగించలేని మరుగుదొడ్లు చిన్నారుల ఆరోగ్యం మరియు భద్రతకు తీవ్రమైన ముప్పుగా మారాయని, గత రెండు సంవత్సరాలుగా ఈ గ్రామానికి వైద్యులు కానీ నర్సులు కానీ రాకపోవడం, ప్రాథమిక వైద్య సేవలు అందక, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సుల్తాన్పూర్ గ్రామం దశాబ్దాలుగా ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలవుతోందని పిల్లల కోసం ఉన్న అంగన్వాడి శిథిలావస్థలో ఉండటం, వైద్య సేవలు అందక గర్భిణీ స్త్రీలు ప్రమాదంలో పడటం అమానవీయమైన విషయమని ఈ సమస్యలపై ఇప్పటికీ చర్యలు తీసుకోకపోతే బీజేపీ పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతుందని, సంబంధిత అధికారులు, ముఖ్యంగా ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తక్షణమే స్పందించాలని హెచ్చరించారు.

# గుండాల నూనెగూడెం గ్రామాల మధ్య వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి

**గుండాల క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల నూనెగూడెం గ్రామాల మధ్య వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం జిల్లా కమిటీ పిలుపుమేరకు పోరుబాటలో భాగంగా వాగుపై ఉన్న బ్రిడ్జిని పరిశీలించి మాట్లాడుతూ.భారీ వర్షాలు కురిసి వరదలు వచ్చినప్పుడల్లా గుండాల మండల కేంద్రం నుండి వస్తా కొండూరు బండ కొత్తపల్లి నూనె గూడెం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయనీ దీంతో పాటు గుండాల దేవరుప్పుల మండలాలను కలుపుతూ.ఉన్న ఈ ప్రధాన రహదారి పై ఉన్న బ్రిడ్జిని రాష్ట్ర ప్రభుత్వం గత పదేళ్లుగా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు, ఈ బ్రిడ్జి నిర్మాణం కొరకు అనేకసార్లు రైతులు అఖిలపక్షాల ఆధ్వర్యంలో,ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకుపోవడం జరిగిందన్నారు ఆందోళన కార్యక్రమాలు జరిగినప్పుడల్లా బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చి వదిలివేస్తున్నారని



విమర్శించారు,గత పదేండ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు దాటిన బ్రిడ్జి నిర్మాణం నీధుల కేటాయింపు పై దృష్టి పెట్టడం లేదని అన్నారు.హై లెవెల్ బ్రిడ్జి సాధనకై రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో, సిపిఎం నాయకులు ఎండి ఖలీల్ తునం సైదులు దార అనిల్ బొంత నరసింహ శ్రీను ప్రశాంత్ పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా పనుల జాతర : కప్పాటి పాండురంగా రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె జాతర రెండవ విడుత కార్యక్రమలో భాగంగా కందుకూరు మండలం బాచుపల్లిలో ప్రత్యేక అధికారి ఖజా హబీబులద్దీన్, కార్యదర్శి శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలసి పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి. పనుల జాతరలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 80 వేలతో నిర్మాణం చేసిన పశువుల షేడ్ ను, 25 వేలతో నిర్మించనున్న కంపోస్టు పిట్ నిర్మాణం కొరకు ముగ్గును పోసి ప్రారంభిచిన అనంతరం పాండురంగా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, పల్లెల్లో మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా 2,199 కోట్లతో పనుల జాతర కార్యక్రమం ద్వారా తెంలగాణ పల్లెల్లో లక్షకు పైగా పనులు లక్యంగా మార్చి 2026 నాటికి అన్ని పనులను పూర్తి చేసేలా ప్రజా ప్రభుత్వం కార్యచరణ రూపొందించిందని ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు గ్రామీణాభివృద్ధికి ఈ పనుల జాతర కీలక మైలురాయిగా నిలుస్తుందని ఇది రాజకీయాలకు అతీతమైన పండుగ ఈ జాతరలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల మరుగుదొడ్లు, పశువులు, మేకలు, కోళ్ల షెడ్‌లు, వ్యవసాయ చెరువులు, ఓపెన్ బావులు, నర్సరీలు, తోటలు, నీటి సేకరణ చెరువులు, సిసి రోడ్లు, చేపల చెరువులు, చెక్ డ్యామ్‌ల నిర్మాణంతో సహా విస్తృత శ్రేణి గ్రామీణ పనులను గ్రామీణాభివృద్ధి కోసం ప్రజా ఉద్యమంగా నిర్వహిస్తున్న పలు ప్రాంతాల్లో ప్రత్యేకంగా కార్యక్రమాలను నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమములో జాతీయ ఉపాది హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మద్దెల రాములు, మాజీ సర్పంచ్ యలాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవులపల్లి క్రిష్ణ, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు వెంకటేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొంతం యుగెందర్ రెడ్డి, అనెగోని నవీన్ గౌడ్, మలగల విజయ్ కుమార్, కాటం దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.